క్లుప్తంగా

చదువులో రాణించాలి



సమావేశంలో పాల్గొన్న ఏసీపీ కుషాల్కర్ తదితరులు

షాద్‌నగర్ టౌన్: విద్యార్థులు చదువులో రాణించాలని ఏసీపీ కుషాల్కర్ అన్నారు. పట్టణ శివారులోని కుంట్లరాంరెడ్డి గార్డెన్‌లో సోమవారం రవీంద్రభారతి పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ల వాడకానికి సాధ్యమైనంత దూరం ఉండాలని సూచించారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో టైం వేస్ట్ చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు



యూజీడీ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

శంకర్‌పల్లి: నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె మున్సిపాలిటీ పరిధిలోని 6,11వ వార్డుల్లో రూ.12లక్షలతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు పారిశుద్ధ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు చంద్రమౌలి, శ్రీనాథ్‌గౌడ్, శ్వేతారెడ్డి, బొద్దు లావణ్యరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం దినేష్ ఆధ్వర్యంలో సోమవారం టీపీస్‌యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. టీచర్లు ఐకమత్యంతో ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, హెచ్‌ఎం రత్నయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్వ్యూలు



నిరుద్యోగులతో మాట్లాడుతున్న అధికారులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎస్టీ నిరుద్యోగుల స్వయం ఉపాధికై ఏర్పాటు చేసిన ఇంటర్వ్యూలు ముగిశాయి. 2021–22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసేందుకు 15 యూనిట్లు మంజూరు చేయగా.. 61 మంది నుంచి దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ మహేష్‌బాబు తెలిపారు. ఇందులో ఇంటర్వ్యూకు 59 మంది యువతీయువకులు హాజరైనట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం రామస్వామి, ఎస్‌బీఐ మేనేజర్ హేమలత, గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ సుదీర్ పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ నియోజకవర్గ అధ్యక్షుడికి సన్మానం



అనంతయ్యను సన్మానిస్తున్న సభ్యులు

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామంలో సోమవారం స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన చిన్నోళ్ల అనంతయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు చంద్రయ్య, లక్ష్మయ్య, కృష్ణయ్య, బుచ్చోళ్ల సత్యనారాయణ, జంగయ్య, చిన్ననర్సింహులు, రాజ్, రామకృష్ణ, అరుణ్‌కుమార్, నరేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: క్రీడల్లో ప్రతిభ చూపే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని కక్కులూరు క్రీడా ప్రాంగణంలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడా పోటీలతో నూతన పరిచయాలు ఏర్పడుతాయన్నారు. గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రశాంతి రెడ్డి యూత్ క్లబ్ జిల్లా అధికారి ఐజయ్య, ఎంపీడీఓ అనురాధ, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ మమత, ఎంపీటీసీ సభ్యుడు కరుణాకర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు జీవన్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింహులుగౌడ్, నెహ్రూ యువ కేంద్రం మండల కో ఆర్డినేటర్ మహేశ్ పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

క్రీడలతో మానసికోల్లాసం

మొయినాబాద్ రూరల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని చేవెళ్ల ఆర్డీఓ వేణుమాధవ్‌రావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎన్కేపల్లి సమీపంలో న్యూ మేడస్ వన్ ఛాంపియన్ క్రికెట్ మైదానంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంయుక్తంగా భగత్‌సింగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. యువత సన్మార్గంలో నడిచి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. యువత చదువుతోపాటుగా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రికెట్ టోర్నీలో 16 జట్లు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి, ప్రభులింగం, టి.రామకష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కిషోర్, జిల్లా సమితి సభ్యుడు కె.చందుయాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, జిల్లా అధ్యక్షుడు పి.శివకుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణచారి, సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, హిమాయత్‌నగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కంజర్ల శేఖర్, చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోట్ల సత్యనారాయణ, సుధాకర్‌గౌడ్, సునిల్, రాజు, మహ్మద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద యువతకు ఆదర్శం

చేవెళ్ల: స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని చేవెళ్ల సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, జూనియర్ కళాశాలలో వివేకానంద జయంతి సందర్భంగా క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను నిర్వహించి న సీఐ మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, డై రెక్టర్లు ఇంద్రాసేనారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొయినాబాద్ రూరల్: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఆర్డీఓ



చేవెళ్ల: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ వెంకటేశ్వర్లు

అక్రమ కేసులను ఎత్తివేయండి

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి

షాద్‌నగర్: నిజామాబాద్ జిల్లాలో న్యాయవాదులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు షాద్‌నగర్‌లో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ... నిజామాబాద్ జిల్లాలో అడిషనల్ కలెక్టర్ కోర్టు ఆవరణలో న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసి కోర్టు సిబ్బంది పై, న్యాయవాదుల దురుసుగా వ్యవహరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం న్యాయవాదులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు చెట్ల శంకర్, వేణుగోపాల్‌రావు, చెంది మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

'చలో ఇందిరా పార్క్'కు కాంగ్రెస్ నేతలు



షాబాద్ నుంచి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

షాబాద్: సర్పంచ్‌ల నిధుల దారి మళ్లింపు విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న చలో ఇందిరా పార్క్ ధర్నాను విజయవంతం చేసేందుకు సోమవారం టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండల పరిధిలోని హైతాబాద్ నుంచి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, సర్పంచ్‌లు అధిక సంఖ్యలో తరలివెళ్లినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలకు నిధులు దారి మళ్లింపు విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌లను మోసం చేసిందన్నారు. ఇప్పటికే సర్పంచ్‌లు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, మల్లేశ్, ఆర్.శేఖర్, బుచ్చయ్య, శ్రీనివాస్, గౌరీశ్వర్, బురాన్, దస్తగిరి, ప్రభాకర్‌రెడ్డి, రాములు, ఆంజనేయులు, రవి, యాదయ్య, కృష్ణ, రామస్వామి, గోపాల్, యూనిస్, చంద్రయ్య, మల్లయ్యగౌడ్, నర్సింలు, సుభాశ్‌రెడ్డి, కిషోర్ తదితరులున్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



ఎమ్మెల్సీ అభ్యర్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి కమలాకర్

కేశంపేట: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కమలాకర్ అన్నారు. వేములనర్వ, కొత్తపేట, కేజీబీవీ, కేశంపేట, పాపిరెడ్డిగూడ గ్రామాల్లోని పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. పీఆర్టీయూ బలపర్చిన అభ్యర్థి గుర్రం చెన్న కేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. 317 జీఓ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులకు సంఘం అండగా ఉండి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్, మండల అధ్యక్షుడు శ్రీనివాససాగర్, కరుణాకర్, వెంకట్‌రెడ్డి, నారాయణ, అబ్దుల్ భారీ, జానకిరామ్, ప్రేమ్ కుమార్, ఆనంద్, బాలీశ్వర్, చెన్న కృష్ణారెడ్డి, ఇలాయస్, చెందు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మైసమ్మ బోనాలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

చేవెళ్ల: మండల పరిధిలోని రేగడిఘనాపూర్‌లో సోమవారం మైసమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనమెత్తి ఊరేగింపుగా అమ్మవారికి ఆలయానికి చేరకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే రత్న అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ ఉత్సవాల్లో సర్పంచ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

శివదీక్షలు పవిత్రమైనవి

కొందుర్గు: శివదీక్షలను నియమ నిబంధనలతో ఆచరించాలని గురుస్వామి కమ్మరి భూపాలచారి సూచించారు. సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల శివాలయంలో శివస్వాముల మండల దీక్ష మాలధరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివదీక్షలు ఎంతో పవిత్రమైనవని, వాటిని భక్తి శ్రద్ధలతో పాటించాలని, తద్వారా ముక్తి లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి తొమ్మిది వందల మంది శివదీక్షలను స్వీకరించారు.

వైభవంగా మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

మొయినాబాద్: మండల పరిధిలోని చిలుకూరు సురకంటి భ్రమరాంబ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవా ల్లో భాగంగా సోమవారం స్వామి వారి ఉత్సవ మూర్తిని గ్రామంలో ఊరేగించారు. ఒగ్గు కళాకారుల విన్యాసాలతో ఊరేగింపు ఘనంగా కొనసాగింది. మధ్యాహ్నం నల్లపోచమ్మ బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపులో ఆలయ కమిటీ చైర్మన్ మల్లేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్, ఉపసర్పంచ్ సుధాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆంద్రూ, నాయకులు రాజు, వెంకటేశ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిగూడలో...

మండల పరిధిలోని నాగిరెడ్డిగూడలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి నాగవెల్లి నిర్వహించారు. ఉత్సవాల్లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేరి రాంచందర్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను యాదవ సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు అశోక్‌యాదవ్, నాయకులు భిక్షపతియాదవ్, కుమార్‌యాదవ్, శంకర్‌యాదవ్, గంగయ్యయాదవ్, మల్లేశ్‌యాదవ్, మహేందర్‌యాదవ్, రమేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకూరులో మల్లికార్జున స్వామి ఊరేగింపు

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

ఎంఈఓ అక్బర్

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ అక్బర్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మునీర్ పాషా అన్నారు. సోమవారం వారు మండల కేంద్రంలోని బాలికల జెడ్పీహెచ్ఎస్ వద్ద టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్ యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు దయానందం, శివానందం, హెచ్‌ఎం రజియా సుల్తానా, జిల్లా నాయకులు అంజయ్య, మొగులయ్య, మండల నాయకులు శ్రీరత్న, సుదర్శన్, శ్రీనివాస్‌చారి, షాజది, సుధ, సునీత, కవిత, మమత, సుమిత్ర, రాజ్యలక్ష్మి, అనుసూజ, అమృత తదితరులు ఉన్నారు.



క్యాలెండర్‌ను అవిష్కరిస్తున్న ఎంఈఓ అక్బర్, టీఎస్ యూటీఎఫ్ నాయకులు

డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

కొందుర్గు: అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా.. నిరుపేదలకు ఇంటి స్థలం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి, నేటికీ వాటి ఊసెత్తడం లేదని, ఇచ్చిన హామీని ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శిస్తూ.. అర్హులకు రెండు పడక గదులు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్, నాయకులు సుధాకర్, మంజుల, చెన్నయ్య, బాల్‌రాజ్, చిన్నయ్య, రాజు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేద్దాం

ఎంపీపీ రవీందర్ యాదవ్

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ ఎల్లనమోని రవీందర్ యాదవ్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాశాఖ అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కంటి వెలుగుపై గ్రామాల్లో సభలను నిర్వహించాలన్నారు. 100 రోజుల పాటు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని, జనాభా ప్రాతిపదికన నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకునే విధంగా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ శిబిరంలో అవసరమైన వారికి కంటి అద్దాలు, ఆపరేషన్లు ఉచితం అన్నారు. అనంతరం అర్హులకు ఆసరా కార్డులను అందజేశారు. కార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల, వైస్ ఎంపీపీ అనురాధ, ఇన్‌చార్జి ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీహెఈఓ ఆంజనేయులు, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్‌ఖాన్, తలసాని వెంకట్‌రెడ్డి, నవీన్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, శంకర్, జగన్, కృష్ణయ్య, మల్లేశ్ యాదవ్, రాజు, నరేష్‌యాదవ్, కుమార్‌గౌడ్, రామకృష్ణ, భూపాల్‌రెడ్డి, పర్వాత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేశంపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ



శంకర్‌పల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి

ప్రజలను ప్రోత్సహించాలి

కొందుర్గు: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ అన్నారు. కొందుర్గు మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతి కార్యదర్శులకు కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించి, ప్రజలందరు పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ లాలయ్య పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కొత్తూరు: కంటిజబ్బుల నివారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి కోరారు. ఇందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18నుంచి నిర్వహించనున్న కంటివెలుగులో వైద్యులు.. రోజుకు 300 మందికి కంటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. అవసరైన వారికి కళ్లద్దాలు, సమస్య తీవ్రత ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, తహసీల్దార్ రాములు, అధికారులు, కొత్తూరు మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

షెడ్యూల్ రూపొందించండి

షాబాద్: ఈ నెల 18 నుంచి ప్రారంభించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షాబాద్ ఎంపీపీ కోట్ల ప్రశాంతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పీహెచ్‌సీలు, గ్రామ పంచాయతీల వారీగా షెడ్యూల్ రూపొందించాలన్నారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి కంటి పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ అనురాధ, ఏంఈఓ శంకర్‌రాథోడ్, చందనవెల్లి డాక్టర్ వరలక్ష్మి, ఎంపీఓ మధుసూదన్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆయూబ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు సహకరించాలి

మొయినాబాద్‌రూరల్: కంటి వెలుగు 2వ విడత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నక్షత్రం అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సంధ్య అధ్యక్షత అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. అంధత్వ రహిత తెలంగాణ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు మంజుల, స్వరూప, రాజు, సీహెచ్ఓ నర్సింగ్‌రావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

శంకర్‌పల్లి: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడతూ.. ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకయ్యగౌడ్, ఎంపీఓ గీత, ఏపీఎం భీమయ్య, ఏపీఓ నాగభూషనం, శంకర్‌పల్లి, టంగటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు రేవతిరెడ్డి, సత్యజ్యోతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది: హెచ్‌ఎం



డ్రమ్‌సెట్ అందజేస్తున్న దాత

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు దాతలు అందించే సహకారం మరువలేనిదని చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ఎల్ఐసీ ఏజెంట్ కిచన్నగారి వెంకట్‌రెడ్డి సోమవారం రెండు డ్రమ్స్‌సెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు అందించే సహకారం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దాత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టిసారించి ఉన్నతంగా ఎదగాలని సూచించారు.



షాద్‌నగర్: డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి నుంచి రివార్డు అందుకుంటున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు